# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



సోమవారం 01 జులై 2024 , పేజీలు 05


# సహకరించే బాధ్యత మనది.... మంచి నిర్ణయాలతో అభివృద్ధి చేసే బాధ్యత అధికారులది

◈ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

**కాగజ్ నగర్ ,జూన్ 30, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో అధికారులకు సహకరించే బాధ్యత ప్రజాప్రతినిధులదని, మంచి నిర్ణయాలతో అభివృద్ధి చేసే బాధ్యత అధికారులదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఆదివారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోనేరు కృష్ణారావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు,సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు లతో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి అంకిత భావంతో జిల్లాను అభివృద్ధిలో ముందంజలో ఉండే విధంగా సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. కాగజ్ నగర్ మండలం శ్రీరాంనగర్ లోని పల్లె దవాఖాన, ఈజ్గాంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కాగజ్ నగర్ పట్టణంలోని 12వ వార్డులో గల పల్లె దవాఖాన,ఎ.ఎం సి.(కాపు వాడ)లోని మిషన్ భగీరథ అర్బన్ వాటర్ సప్లయి పథకాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించే అవకాశం



ప్రజలు కల్పించారని, అధికారంలో లేని సమయంలో సైతం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేశామని అన్నారు. రాజకీయాలతో ప్రమేయం లేకుండా అధికార యంత్రాంగం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ఇలాంటి పరిస్థితులలో వారిపై ఎలాంటి ఒత్తిడి లేకుండా అభివృద్ధికి సహకరించేలా సమన్వయం కలిగి ఉండాలని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అందించేందుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని, అధికారులు ప్రజలతో మమేకమై ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి అందేలా పర్యవేక్షించాలని తెలిపారు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ కార్యవర్గం రైతుల సంక్షేమం కోసం అధికారుల సమన్వయంతో పనిచేయాలని, కల్తీ విత్తనాలు, నకిలీ ఎరువులను



అరికట్టాలని, రైతులు తీసుకువచ్చిన పంట దిగుబడిని దళారీల పాలు కాకుండా సరైన మద్దతు ధర అందించి రైతు లబ్ధి పొందే విధంగా కృషి చేయాలని తెలిపారు. పోడు భూముల అంశంలో నిబంధనల ప్రకారం సాగులో ఉన్న భూములకు సంబంధించిన అంశాలను పరిశీలించడం జరుగుతుందని, అటవీ అధికారులు పోడు భూముల సమస్యపై ఆయా ప్రాంతాలలో సమీప గ్రామాల రైతులతో సమావేశాలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా నూతనంగా పోడు సాగు చేసే వివరాలతో నివేదిక రూపొందించి, పూర్తి వివరాలతో జిల్లా కలెక్టర్ ను సంప్రదించాలని తెలిపారు. పోడు హక్కు చట్టం ప్రకారం పోడు సాగు చేస్తున్న అర్హులైన రైతులకు పట్టాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

---

## విద్యాభ్యాసనతో ఉన్నత స్థానాలలో నిలిచి

# సమాజానికి ఉపయోగపడాలి

○ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



**ఆసిఫాబాద్ ప్రతినిధి**
**30 జూన్ సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఎంచుకొని విద్యాభ్యాసనతో ఉన్నత స్థానాలలో నిలిచి సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఆదివారం జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఎంచుకొని విద్యాభ్యాసనతో సాధించి సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని అన్నారు.పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల ఉపాధ్యాయ బృందం పై ఉన్న నమ్మకంతో వారి తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపిస్తున్నారని, వారి నమ్మకాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనకి ఉందని, వర్షాకాలం కావడంతో విష పురుగులు, విష జ్వరాల బారిన పడకుండా కంటికి రెప్పలా పిల్లలను కాపాడుకోవాలని అన్నారు. రేపటి తరాలు సన్మార్గంలో నడిచేలా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యత కలిగిన వృత్తి అని, పాఠశాలలకు వచ్చే పిల్లలకు పాఠ్యాంశాలతో పాటు సమాజంపై అవగాహన కల్పించాలని అన్నారు.

తరువాయి… 2లో

---

## రైతు భరోసాపై

# ప్రత్యేక మహాజన సభ సమావేశం

**గుడిహత్నూర్:జూన్ 30మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలోని రైతు వేధికఆవరణము లో ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అద్యక్షులు ముండే సంజీవ్ కుమార్ అధ్యక్షతన ప్రత్యేక మహాజన సభ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తుందన్నారు ఉన్నత అధికారుల ఆదేశానుసారం రైతుల నుంచి రైతు భరోసా పై అభిప్రాయాలు తెలుసుకొని ఉన్నత అధికారుల దృష్టికి తీసుక వెళ్లడం జరుగుతుందన్నారు జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య రైతుల నుండి సలహాలు సుచనలు నమోదు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ అరుణ, మండల వ్యవసాయ అధికారి రేవతి, ఏఈ ఓ వెంకటి,సంఘ డైరెక్టర్ దిలీప్, దగుడు. జైవంత్ రావ్,కార్యదర్శి కేంద్రే పండరి, సిబ్బంది, వివిధ గ్రామల రైతులు తదితరులు పాల్గొన్నారు.



విద్యాభ్యాసనతో ఉన్నత స్థానాలలో నిలిచి

# సమాజానికి ఉపయోగపడాలి

**○ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశ సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

మొదటి పేజీ తరువాయి...



నేటి పోటీ ప్రపంచంలో సమాజంతో పోటీ పడేలా పిల్లలను తయారు చేయాలని,ఉపాధ్యాయులు తాము ప్రతినిత్యం నేర్చుకుంటూ విద్యార్థులకు నేర్పించాలని అన్నారు.విద్యార్థిని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడా ఇతర అన్ని రంగాలలో రాణించేలా వారిని సిద్ధం చేయాలని, విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేస్తూ ఏకాగ్రతతో చదువుకునేలా తర్ఫీదు ఇవ్వాలని అన్నారు. నేటి పోటీ



పరీక్షలలో ఒక్క మార్కు తేడాతో మన ర్యాంక్ ఎంతో దూరానికి వెళు తుందని, ఇష్టంతో,పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలని తెలిపారు. పాఠశాల ఆవరణలో పరిశు భ్రతతో పాటు మొక్కలతో పచ్చదనాన్ని పెంపొందించి ఆహ్లాదకర వాతావరణంలో విద్యను అందించేలా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు కనీసం ఒక మొక్కను దత్తత తీసుకొని సంరక్షించాలని, మొక్కల ఎదుగుదలను గమనిస్తూ తమ జీవితంలో ప్రతిరోజు అభివృద్ధి చెందేలా ఆలోచించాలని తెలిపారు.చెట్లు ప్రాణవాయువును అందించి ఏ విధంగా సమాజానికి ఉపయోగపడుతున్నాయో, అదే విధంగా విద్యనభ్యసించి ఉన్నత స్థానాలలో నిలిచి సమాజానికి ఉపయోగపడేలా అభివృద్ధి చెందాలని అన్నారు.ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకుని సాధించేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాథోడ్ రమేష్ మృతి పట్ల డా. చాంద్ పాషా సంతాపం

**ఖానాపూర్ రూరల్ జూన్ 30 సూర్య మేజర్ న్యూస్**

మాజీ ఎంపి రాథోడ్ రమేష్ మృతి పట్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు డా.చాంద్ పాషా సంతాపం తెలిపారుఉమ్మడి అదిలాబాద్ జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని సుదీర్ఘ రాజకీయ జీవితంలో విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. రాథోడ్ రమేష్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షుడిగా,ఎంపీగా, ఖానాపూర్ ఎమ్మెల్యే గా తనదైన ముద్ర వేశారని,ఎప్పుడూ హుందాగా రాజకీయాలు చేసేవారని,ప్రత్యర్థులను విపక్ష పార్టీల నాయకులను కూడా గౌరవించడం ఆయనకే సొంతం అని,చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి నాయకులను నవ్వుతూ పలకరిస్తూ పెరు పెట్టి పిలుస్తూ యోగ క్షేమాలు అడుగుతూ కుటుంబ సభ్యుడిగా మెలిగే గొప్ప మనిషిని ముఖ్యంగా తన ఆత్మీయున్ని కోల్పోయానని వారి జ్ఞాపకాలు ఎప్పుడు మా మదిలో ఉంటాయని ఆయన లేనిలోటును ఎవరు తీర్చలేరని చాంద్ పాషా అన్నారు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



రమేష్‌తో చాంద్ పాషా (ఫైల్ ఫోటో)

ఆదివాసీ ఎరుకల అభివృద్ధికి ప్రభుత్వం

# ఏకలవ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**- 130 పందుల సహకార సంఘాలకు నిధులు కేటాయించాలి - తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు డిమాండ్**

**బెల్లంపల్లి, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి ఎరుకల సామాజిక వర్గం అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధికి రూ 500ల కోట్లు కేటాయించాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎరుకల కులస్తులు పందులు పెంచుకునేందుకు ఎరుకల ఎన్పవర్మెంట్ కింద రూ,,60 కొట్లు కేటాయించిందని ఆయన తెలిపారు. ఈ నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో 50వేల మంది ఎరుకల కులస్తులు పందులు పెంచుకొని జీవనం సాగిస్తున్నారని నేడు సమాజానికి దూరంగా ఉంటూ కులవృత్తిని చేసుకోలేక దయనీయ స్థితిలో జీవనం సాగిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎరుకల కులస్తుల అభివృద్ధికి తోడ్పడుతామని ప్రకటించారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి




రేవంత్ రెడ్డి ఎరుకల కులస్తులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాజు డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో పట్టణాల్లో పందులు పెంచుకునేందుకు ఊరు చివరన భూములు కేటాయించాలని అందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు ఎరుకల కులస్తులను ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అందుకు పాలక ప్రభుత్వాలు బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈసమావేశంలో తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్యాల బాపు, మండల అధ్యక్షులు శ్రీరాముల రమేష్, జిల్లా మండల నాయకులు శ్రీరాముల ముత్తన్న, శ్రీరాముల దుర్గమ్మ, రేవెల్లి బుచ్చక్క, సుల్తాన్, సుశీల, దుగ్యాల పుష్ప, శ్రీరాముల బానే, శ్రీరాముల మల్లేష్, బిజిలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల

# ఆత్మీయ సమ్మేళనం

**రామకృష్ణాపూర్, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణం జడ్పీ బాయ్స్ & గర్ల్స్ హై స్కూల్‌లో 2000-2001 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల మంచిర్యాల ఎం కన్వెన్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది, పూర్వ విద్యార్థులు దాదాపు 24 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి, నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు,కార్యక్రమం అనంతరం గురువులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు.



ఆనందోత్సవాల నడుమ

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మందమర్రి టౌన్, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాలలో 1993 - 94 బ్యాచ్ 10వ తరగతికి చెందిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆత్మీయ కలయికను ఆదివారం సీఈఆర్ క్లబ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. వారంతా ఒకచోట చేరి వారి అనుభవాలు నెమరేసుకుని ఈ విధంగా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందనీ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. చాలా సంవత్సరాల తరువాత కలుసుకున్న వారంతా స్థితిగతులను పంచుకుని, యోగాక్షేమాలు అడిగి తెలుసుకుని, అవధులు లేకుండా రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం గ్రూప్ ఫొటోలు దిగి, సామూహిక బోజనాలు చేసి ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 30 యేళ్ళ తరువాత ఏక్కడెక్కడో స్థిరపడిన వారంతా వాట్సప్ ను వేదికగా చేసుకుని ఏకమై ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మేము ఈ రోజు ఇంత గొప్ప స్థాయికి రావడానికి విద్య బుద్ధులు నేర్పిన మా గురువులే కారణమని తల్లి, తండ్రి తరువాత ఎవరైనా గురువులను గౌరవించాలని అన్నారు. త్రిమూర్తులు అంటే తల్లి, తండ్రి, గురువు అని అన్నారు. మేము గురుదక్షిణ కింద వారికి ఏమిచ్చినా వారు రుణం తీర్చుకోలేమని తెలిపారు. అలాగే ఉపాధ్యాయులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులందరినీ కలుసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు తమ కంటే ఉన్నత స్థాయికి ఎదిగితే దానికి మించిన గురుదక్షిణ లేదన్నారు. అనంతరం విద్యార్థులు వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంతపురి రాజు, ఎల్ రమేష్, సదానందం, జయరాజ్, భీమ్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ స్టాప్ సబ్ కమిటీ

# ఏఐటీయూసీ నూతన కమిటీ ఎన్నిక

**కాసిపేట, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్**

మైనింగ్ స్టాప్ సబ్ కమిటీ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భరత్ కాలనీ సోమ గూడెం కమ్యూనిటీ హాల్ యందు సమావేశం జరిగినది. సభాధ్యక్షులుగా చొప్పరి శ్రీహరి ముఖ్య నాయకులు బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బియ్యాల వెంకటస్వామి పాల్గొన్నారు. బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ బియ్యాల వెంకటస్వామి మాట్లాడుతూ మైనింగ్ ఉద్యోగులందరిని ఐక్యం చేయాలని వారు అనేక సమస్యలతో యాజమాన్యం ఒత్తిడి జరగడం వల్ల మానసికంగా గురి అవుతున్నారన్నారు. కావున వారి న్యాయమైన సమస్యలను పరిష్కారం దిశగా అందర్నీ ఏకతాటిపై తెచ్చి కాసిపేట 1వ గని ఏఐటియూసి ఆధ్వర్యంలో మైనింగ్ స్టాప్ సబ్ కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినదని ,ఉపాధ్యక్షులుగా చొప్పరి శ్రీహరి కార్యదర్శి శఖ్యం శంకరయ్య, సహాయ కార్యదర్శి జెట్టి ప్రశాంత్ ఏ/రిలే ఇంచాన్ ఇన్చార్జి బల్లెం శ్రీనివాస్ బీ/రిలే ఇన్చార్జి దినేష్ సి/రియలే ఇన్చార్జి ఉదయ్ మహేందర్ జనరల్ షిఫ్ట్ ఇంచార్జి రాజు వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ పాల్గొన్నారు.



పదవీ విరమణ పొందిన

## ఉపాధ్యాయునికి సన్మానం

గుడిహత్నూర్ : జూన్ 29 మేజర్ సూర్య న్యూస్



మండలంలోని తోషం జిల్లా పరిషత్ సెకండరీ ప్ర భుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న రాములు యాదవ్ పదవీవిరమణ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాములును సిబ్బంది శాలువ, పులామాలతో సత్కరించారు ఈ కార్యక్రమానికిముఖ్య అతిధిగా హాజరైన డిఈఓ ప్రణీత మాట్లాడుతూ విధులు నిర్వహించిన చోట చేసిన సేవలకు గుర్తింపు తప్పకుండా లభిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ నారాయణ,హెచ్ఎం గోపాల్ సింగ్ తిలవత్,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్ పర్సన్ అనూష, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ కాంపల్లి శంకర్ కు మహనంది అవార్డు

**- జ్యోతిర్ వాస్తు సేవలు అందించినందుకు వరించిన అవార్డు.**

బెల్లంపల్లి, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్:

బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, జ్యోతిర్ వాస్తు నిపుణులు డాక్టర్ కాంపల్లి శంకర్ కు బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా సనాతన ధర్మంపై మక్కువతో జ్యోతిర్వాస్తు సేవలు ఉచితముగా అందించినందుగాను తెలుగు వెలుగు సాహితీ వేదిక వారు మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాల సందర్భంగా తెలుగు వెలుగు జాతీయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం రోజున కరీంనగర్ లోని ఫిలిం భవన్ లో ఆయనకు మహా నంది అవార్డును మరియు జాతీయ పురస్కార సన్మాన పత్రాన్ని ప్రదానం చేశారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ కాంపల్లి శంకర్ సనాతన ధర్మం, జ్యోతిష్యం మరియు వాస్తు పైన గల ఆసక్తితో హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జ్యోతిర్వాస్తు పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమాలో అభ్యసించి "ఆధునిక నిర్మాణ శిల్పం ఆర్కి ట్రక్చర్, వాస్తు బేసిక్ ఆర్కిటెక్చర్ అండ్ ఇంజనీరింగ్, జ్యోతిష శాస్త్ర ప్రాథమిక అంశాలు, దేవాలయాల వాస్తు శిల్పరీతులు, భూమి కొలతలు, గృహ నిర్మాణ వాస్తు, స్థల వాస్తు, బోరు బావుల వాస్తు" తదితర అంశాలపై అధ్యయనం పూర్తి చేశారు. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో జ్యోతిర్వాస్తు పిజి డిప్లమా ఉత్తీర్ణత ధ్రువీకరణ పత్రాన్ని పొంది బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ ద్వారా జ్యోతిర్ వాస్తు సేవలు ఉచితముగా ప్రజలకు అందించినందుకు గాను ఆయనకు నంది అవార్డు ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాంపల్లి శంకర్ ను విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, జాతీయ అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థల వారు కుటుంబ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు. బెల్లంపల్లి ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్న డాక్టర్ కాంపల్లి శంకర్ సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ద్వారా నిత్య అన్నదానంతో పాటు ప్రత్యేక జ్యోతిర్వాస్తు సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు, సేవకులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. జ్యోతిష్యం మరియు వాస్తు శాస్త్రంలో ఆయన మరెన్నో మెట్లు ఎక్కి అద్భుతాలు సాధించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. బెల్లంపల్లి ప్రాంత ప్రజలు సరైన వాస్తు జ్యోతిష్య విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని పట్టణానికి చెందిన జ్యోతిర్ వాస్తు నిపుణులు డాక్టర్ కాంపల్లి శంకర్ ఆకాంక్షించారు.




### జూలై 09 కార్మికుల డిమాండ్స్ డేని జయప్రదం చేయండి

**- సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగురు.రాములు**



నిర్మల్ ప్రతినిధి జూన్ 30, సూర్య మేజర్ న్యూస్

జూలై 9న జరిగే కార్మికుల డిమాండ్స్ డేని జయప్రదం చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ వంగురు. రాములు కార్మికులకు పిలుపునిచ్చారు.సిఐటియు జనరల్ బాడీ సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు పి . గంగామణి అధ్యక్షతన జరిగింది.ఈ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర కోశాధికారి , వంగురు. రాములు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తానని చెప్పిందని,సహజ వనరులైన బొగ్గు బావులను ప్రైవేటీకరణకు పూనుకున్నదని మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా చేసి డిమాండ్స్ డేని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులకు ఈపీఎఫ్ చెల్లించడంలో నిర్లక్ష్యం వహించిన యాజమాన్యాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించారని, దేశ సహజ వనరులైన బొగ్గు గనులను, దేశ సంపదను అమ్ముతున్నారని విమర్శించారు. బొమ్మెనసురేష్ సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి బొగ్గు గనులను కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం వేలం వేస్తున్నారని దీన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్ల ను రద్దు చేయాలని కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలని ,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్మికుల సమస్యలపై జూలై 09 కార్మికుల కోర్కెల దినాన్ని జయప్రదం చేయడంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్మికులకు 11 నెల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి,మధ్యాహ్న భోజన కార్మికులకు 8 జీతాలు 5 నెల బిల్లులు విడుదల చేయాలి,2 ఎ ఎన్ ఏం 3 నెలల జీతాలు విడుదల చేయాలి, బాసర త్రిబుల్ ఐటీ కార్మికులకు 2021 నుంచి వి డి ఎ డబ్బులు పెండింగ్ ఉన్నాయి వెంటనే మంజూరు చేయాలి ఖానాపూర్ సీడీపీఓ అవినీతి ఆరోపణలు చేస్తున్నరు విచారణ పూర్తి చేసి ఖానాపూర్ సీడీపీఓ విధుల నుంచి తొలగించాలి,రాణి అంగన్వాడి టీచర్ కు ఆంధ్రజ్యోతి విలేకర్ కు అక్రమ సంబంధం అంటగట్టిన సీడీపీఓ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి న్యాయం చేయాలి, ఆశ అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి,ఈ జనరల్ బాడీ సమావేశంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ బి.లలితను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది 9 మంది కమిటీ సభ్యులు సిఐటియు జిల్లా అధ్యక్షులు పి . గంగామణి,సిఐటీయూ ఉపాధ్యక్షులు ఎస్కె దాదారావు,శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ బి లలిత, అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి శైలేజా,ఉపాధ్యక్షులు ప్రసాద, ఆశ వర్కర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇంద్రమాల, సరితజిల్లా సహాయ కార్యదర్శి కమల,మధ్యాహ్న భోజనం జిల్లా కార్యదర్శికే రాధ ఉపాధ్యక్షులు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ముత్యాల గంగన్నకు ఘనంగా వీడ్కోలు పలికిన కుచులాపూర్ గ్రామస్తులు

తలమడుగు, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్:

తలమడుగు మండలంలోని కుచులాపూర్ గ్రామానికి చెందిన ముత్యాల గంగన్న గత 35 సంవత్సరాలుగా వీఆర్ఏగా గ్రామ అభివృద్ధిలో గ్రామంలోని ప్రతి పనిలో ఆయన తోడుగా ఉండి ఎనలేని సేవలందించిన ఆయన పదవి కాలం పూర్తయిన సందర్భంగా కుచులాపూర్ మాజీ సర్పంచ్ మోహితి ప్రభ దేవరావు మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఘనంగా ఆయనకు శాలువాతో సత్కరించి పూల బొకేను మెమొంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, దేవన్న, జనార్ధన్ ,మల్లయ్య, దీపక్, రణవీర్, జనార్ధన్, లచ్చన్న గ్రామస్తులు ఉన్నారు.

## సంక్షేమం వసతి గృహాలు పై చిన్నచూపు

**- ఏఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా కన్వీనర్ కైలాష్.**

నిర్మల్ జూన్ 30, సూర్య మేజర్ న్యూస్




సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. మరియు విద్యార్థుల బోధన ఫీజులు తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా కన్వీనర్ కైలాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 14ఏళ్లుగా కాస్మోటిక్ చార్జీలు పెంచడం లేదు. నెలకు బాలికలకు రూ.75, బాలురకు రూ.50 మాత్రమే చెల్లిస్తోంది. కాస్మోటిక్ చార్జీలు పెంచాలంటూ ఐదేళ్ల క్రితం చేసి న ప్రతిపాదనలకు గత ప్రభుత్వం ఆమోదం తెలపగా.. ఇప్పటికీ ఉమ్మడి రాష్ట్రంలో చేసిన ప్రతిపాదనలే కొనసాగుతున్నాయి. అన్నారు సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులపై ప్రజాప్రతినిధులు, అధికారులు చిన్నచూపు చూస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో 2008మార్చిలో అమలు చేసిన కాస్మోటిక్ చార్జీలనే ఇప్పటికీ అమలు చేస్తున్నారు. కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఐదేళ్ల క్రితం రెండుసార్లు ప్రతిపాదనలు పంపారు. గురుకులాలు, వసతి గృహాల్లో 5-7 తరగతుల బాలికలకు నెలకు రూ.125, 8-10 తరగతుల విద్యార్థినులకు రూ.200, 5-7 తరగతుల బాలురకు నెలకు రూ.100,8-10 తరగతుల విద్యార్థులకు నెలకు రూ.150 ఇవ్వాలని ఎస్సీ సంక్షేమశాఖ ఐదేళ్ల క్రితం రెండుసార్లు ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ. ఫలితం లేకుండా పోతుంది అన్నారు.మెస్చార్జీలు పెంచాలని గత ప్రభుత్వంలోని మంత్రుల బృందం01 మార్చి 2023న నిర్ణయించగా.. ఆమోదం పొందలేదు. 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.1200, 8-10వ తరగతి విద్యార్థులకు రూ.1400, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు రూ.1,875ల చొప్పున ఇవ్వాలని మంత్రివర్గ ఉపసంఘం సూచించిన నివేదిక ఆటకెక్కడంతో పాత మెస్చార్జీలే అమలువుతున్నాయి. దీంతో విద్యార్థులకు పూర్తిస్థాయి మెనూ అందడం లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం మెస్చార్జీలు చెల్లిస్తోంది. 1 నుంచి 3వ తరగతి వరకు చదివేవారికి ఒక్కొక్కరికి నెలకు రూ.950 చొప్పున చెల్లిస్తోంది.8-10 తరగతి విద్యార్థికి రూ.1,100, ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ వరకు నెలకు రూ.1,500 చొప్పున ప్రభుత్వం అందిస్తోంది.అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమహాస్టళ్లపై చిన్నచూపు చూస్తోంది. మెస్ చార్జీలు పెంచడం లేదు. 14ఏళ్లు దాటుతున్నా కాస్మోటిక్ చార్జీలు పెంచలేదు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదివే సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలపై ప్రభుత్వం దురుద్దేశ్యంతోనే ఎలాంటి చార్జీలను పెంచడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.

### పెండింగ్ డైట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

2023-24 సంవత్సరానికి సంబంధించి ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలకు సంబంధించి, గత పది నెలలుగా డైట్ బిల్లులు పెండింగ్ ఉండటం తో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావునా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ డైట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న పిజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రూ. 5600 కోట్ల పైగా రూపాయలు పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో డిగ్రీ పీజీ తోపాటు వివిధ పూర్తి చేసిన కోర్సులు విద్యార్థులకు ఆయా కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.బోధన ఫీజులు ఉపకార వేతనాల బకాయిలు నాలుగేళ్లుగా విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల దొంద వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. ఈ విద్యా సంవత్సరానికి గాను 5600 కోట్లకు చేరుకున్నాయి దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారింది అని అన్నారు ఎక్కడ టోకెన్లు అక్కడే ప్రభుత్వం ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన దాదాపు 1500 కోట్లకు పైగా బిల్లులకు సంబంధించిన టోకెన్లను అక్కడే ఉన్నాయి ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన బిల్లులో విడుదల చేయాలన్నారు.గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబించిందో ఈ ప్రభుత్వం కూడా అదే విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం 7 నెలలు పాలనలో విద్యా రంగానికి ఒరిగిందేమి లేదని ఆయన అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న పీజీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్,వినోద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సోమవారం 01 జులై 2024

## ముక్రా బిలో రైతు అభిప్రాయ సేకరణ కార్యక్రమం

**ఇచ్చోడ,జూన్ 30, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని ముక్రా బి గ్రామంలో రైతులకు రైతు బంధు ,రైతు భీమా గురించి రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు రైతులు ప్రభుత్వం 10 ఎకరాల వరకు మాత్రమే రైతుబందు ఇవ్వాలని, ప్రభుత్వం 10 లక్షల భీమా పథకాన్ని త్వరలో అమలు పరచాలని,రైతు బంధు,రైతు భరోసా త్వరలో ఇవ్వాలని,విత్తనాలకు ఎరువులకు డబ్బులు అందించాలని కోరారు.గ్రామ మాజీ సర్పంచ్ మారుతి మరియు పి.ఏ.సి. ఎస్.



(ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) చైర్మన్లు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ డి. సి. ఓ.మోహన్, సూపర్డెంట్ ఆడిటర్ అబ్దుల్, ముక్రాభి పి.ఏ.సి.ఎస్. డిసిఎంఎస్ డైరెక్టర్లు కే.సురేష్,సీఈఓ కే శ్రీనివాస్, ముక్రా బి మాజీ సర్పంచ్ మారుతి, ఉప సర్పంచ్ శివాజీ, రైతులు నిజార్ ఖాన్, అప్సర్ ఖాన్, మాధవ్, దత్తురాం, చందర్ సింగ్, భీమ్రావు, సోనేరావు, కైలాస్, నర్సింలు తది తరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ సాప పండరి దంపతులకు నూతన వధూవరుల చేత ఘనంగా సన్మానం

**కుబీర్,జూన్ 30,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ గ్రామంలోని పలు సమస్యలపై జిల్లా స్థాయి అధికారులకు



సమస్యలు విన్నవించడమే కాకుండా పట్టుబట్టి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పరిష్కారం తన వంతు కృషి చేసిన సాప పండరి దంపతులకు ఈ రోజు మాజీ ఎంపిపి వడ్నం జ్యోతి నాగేశ్వర్ గార్లు శాలువాతో సన్మానించడమే కాకుండా-ఈ రోజు తన కూతురు వరపూజ శుభ సందర్భంగా డాక్టర్ వసుంధర ప్రభుత్వ వైద్యురాలు-అల్లుడు హరీష్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ నూతన వధూవరుల చేత గౌరవ డాక్టరేట్ పట్టా పొందిన సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ డాక్టర్ సాప పండరి దంపతులకు కొత్త బట్టలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సాప పండరి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతూ వేల మంది సంఖ్యలో నన్ను గుర్తంచుకోని గౌరవించిన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ మీరు ఈ ప్రోత్సాహంతో మరింత ప్రజా సమస్యల పట్ల దృష్టి పెడుతానని తెలియచేసుకున్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**లోకేశ్వరం,జూన్ 30,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం సేవాలాల్ తండాకు చెందిన పవార్ కృష్ణ(28)ఆర్థిక పరిస్థితి బాగాలేక మరియు ఇతరుల వద్ద చేసిన అప్పులు తీర్చలేక మద్యం త్రాగుటకు బానిసై ఇంట్లో ఎవరు లేనిది చూసి మృతుడు తన ఇంటిలో గల దూలానికి తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు.మృతుని భార్య పవర్ అశ్విని ఫిర్యాదు మేరకు లోకేశ్వరం ఏఎస్ఐ దిగంబర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైతు భరోసా 15 ఎకరాల వరకు

## రైతు భరోసా కల్పించాలి

**బజార్ హత్నూర్ , జూన్ 30, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని రైతు వేదిక లో ఆదివారం ఉదయం రైతు భరోసా అనే అంశం మీద ప్రత్యేక మహాజన సభ ను ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమం లో మెజార్టీ రైతులు మాగాణి ప్రాంత రైతులకు 5 ఎకరాలు నుంచి 7 ఎకరాలు, మెట్ట ప్రాంతం లోని రైతులకు 10 నుంచి 15,20 ఎకరాలు ఉన్న రైతులకు రైతు




భరోసాకల్పించాలని తెలిపారు. ఈ రైతుబంధు (రైతు భరోసా )అనేది రైతులు పంటలు విత్తిన పిదప కాకుండా మే మాసంలోనే ఇస్తే




రైతులు వాటిని చక్కగా వ్యవసాయం కోసం ఉపయోగిస్తారని తెలిపారు. రైతులు పెట్టుబడి లేక పడితులు చేసే అవకాశం ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారి మోహన్ రావ్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం రైతు భరోసా కల్పించి చర్య లు చేపట్టింది. ఇందులో భాగంగానే ఈ ప్రత్యేక మహాజనసభ ఏర్పాటు లో చర్చించడం జరిగిందన్నారు. మీరు ఇచ్చిన అమూల్యమైన సలహాలు ప్రభుత్వం కు నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ నర్సయ్య, నాయకులు భాస్కర్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మేకల వెంకన్న, సంఘం డైరెక్టర్లు పలువురు రైతులు సలహాలు సూచనలు ఇచ్చారు.వ్యసాయ విస్తరణ అధికారి సంతోష్ మాట్లాడుతూ రైతు తమ సూచనలు అధికారులకు తెలపండి అని చెప్పారు.

## బెల్లంపల్లి లో వరల్డ్ కప్ సంబరాలు

**బెల్లంపల్లి టౌన్ జూన్ 30 సూర్య మేజర్ న్యూస్**

ఇండియా టి 20 వరల్డ్ కప్ గెలిచిన సందర్భంగా పాత బస్టాండ్ లోని వర్తక వ్యాపారులు సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ మైనార్టీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అలీ భాయ్ పాల్గొన్ని వారు మాట్లాడుతూ ఇండియా టీం వారు సమిష్టిగా కష్టపడి వరల్డ్ కప్ ని అందజేశారని టీం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజ్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ భాయ్ , స్టిల్ మహేష్ గ మనీ,అంజి,రాకేష్ లక్ష్మణ్,మరియు లిటిల్స్ అయాన్,కార్తీక్,రమ్య తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి మిత్రుల చేయూత



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం కొత్త దామ్రాజ్ పల్లె గ్రామానికి చెందిన యాట వనిత భర్త మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.అయితే యాట వనిత పుట్టినిల్లు ఖానాపూర్ మండలంలోని బీర్నంది గ్రామం కాగా అమేతో పాటు ఆ గ్రామంలోని బీర్నంది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1999-2000 సంవత్సరం ఏడవ తరగతి బ్యాచ్ మిత్రులు,యాట వనిత ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన విషయం తెలుసుకుని ఆదివారం దామ్రాజ్ పల్లె గ్రామంలో మిత్రులు బాధిత కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.వారికి ఇద్దరు కుమారులు ఉన్నారని,చిన్ననాటి మిత్రురాలు వనిత కుటుంబానికి అండగా ఉండాలని మిత్రులమంతా ఆర్థికంగా సహకారం అందించినట్లు,బాధిత కుటుంబానికి చిన్ననాటి మిత్రులమంతా అండగా ఉంటామని ఈ సంధర్భంగా మిత్రబృందం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిత్రులు సుధాకర్,సిహెచ్ రాజన్న, సుస్మిత, సవిత, కళ, ఇలియాస్,రమేష్,మిత్రబృందం,తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు

## జులై 2న డెమో ఇంటర్వ్యూలు

**బెల్లంపల్లి, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్:**




బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల(జూలై) 2న ఉదయం 10 గంటలకు కళాశాలలో నిర్వహించే డెమో, ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. జూన్ 28, 29 తేదీలలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు దరఖాస్తులలో జతపరిచిన జిరాక్స్ సర్టిఫికెట్ల నిజ ధృవీకరణ పత్రాలను తీసుకొని ఇంటర్వ్యూ మరియు డెమోలకు హాజరుకావాలని పేర్కొన్నారు. పీహెచ్డీ అర్హత గల అభ్యర్థులు వారి యొక్క థీసిస్ తో పాటు నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్, ప్రెస్ నోట్, తదితర ధృవీకరణ పత్రాలను తప్పక తీసుకురావలసి ఉంటుందని స్పష్టం చేశారు.

## దేగాం గ్రామంలో ఘనంగా మంద పోచమ్మ పండుగ

**భైంసా,జూన్ 30,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం దేగాం గ్రామంలో ఆదివారం మంద పోచమ్మ పండుగను కురుమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం అధ్యక్షుడు టి.బాబు, టి.పోతన్న, లక్ష్మణ్ పీరజి,బీరప్ప,వీరాన్న,లింగన్న మహిళలు,యువకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

### - రాష్ట్ర మంత్రి సీతక్క



**ఆసిఫాబాద్ ప్రతినిధి 30 జూన్ సూర్య మేజర్ న్యూస్**

ప్రస్తుత విద్యా సంవత్సరంలో డైట్ కళాశాలలో చేరే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ



(సీతక్క) అన్నారు. జిల్లా కేంద్రంలో నాలుగు కోట్ల వ్యయంతో నిర్మించిన డైట్ కళాశాలను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు జెడ్పిటిసి నాగేశ్వరరావు, ఎంపిపి మల్లికార్జున్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డైట్ కళాశాల ప్రస్తావిద్య సంవత్సరం ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల విద్యా సౌకర్యాలు అందుబాటులో ఉండాలని దృఢ సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. డైట్ కళాశాల తరగతులకు సంబంధించి జూలై 7వ తేదీన ఆదిలాబాద్ లో సమీక్ష సమావేశం ఉంటుందని దానిలో నిర్ణయం తీసుకొనున్నట్లు వివరించారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అశోక్, పరీక్షల సహాయ సంచాలకుడు ఉదయబాబు, జిల్లా సైన్స్ అధికారి మధుకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు పోలీసు వారి హెచ్చరిక జారీ

**నిర్మల్ జూన్ 30, సూర్య మేజర్ న్యూస్**



జిల్లాలో శాంతి భద్రతలు కాపాడేందుకు జులై 1-31వ తేది వరకు పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదివారం ప్రకటనలో తెలిపారు. పోలీస్ అధికారుల అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగ్లు, ఊరేగింపులు, ధర్నాలు చేపట్ట రాదని హెచ్చరించారు. గుంపులు గుంపులుగా కనిపించటం, ఆయుధాలు వాడటం, లౌడ్ స్పీకర్ వంటివి నిషేధిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## ఉపాధ్యాయుల ఖాళీలను బదిలీలలో చూపించాలి

**నిర్మల్ జూన్ 30, సూర్య మేజర్ న్యూస్**

అనధికార క్రమ బద్ధీకరణ సరైంది కాదని ఖాళీలను బదిలీలలో చూపించాలని అధ్యక్షుడు తోడిశెట్టి రవికాంత్ అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాల మూత బడనీయమని, వాటిని తెరిపిస్తామని సీఎం చేసిన ప్రకటనకు రాష్ట్రంలో విద్యాశాఖ అధికారులు బి న్నంగా వ్యవహరిన్తున్నారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో ఖాళీలు చూపించడం లేదని పేర్కొన్నారు.



### జిల్లా ప్రధాన ఆసుపత్రిలో

## వైద్యులను నియమించాలి

### మంత్రి సీతక్కకు సీపీఎం ఆధ్వర్యంలో వినతి పత్రం

**ఆసిఫాబాద్ ప్రతినిధి 30 జూన్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రిలో ప్రజలకు పూర్తి స్థాయిలో వైదు లను నియమించాలని జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో సీపీఎం పార్టీ ఆధ్యర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం.దినకర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పెద్ద ఆసుపత్రి ఉన్నప్పటి ఆ ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన వైద్యులు లేక ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి వాస్తు ఉంటారు కానీ ఆ ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడం వలన రోగులను మంచిర్యాల.కరీంనగర్ తదితర ప్రాంతాలకు రిఫర్ చేస్తున్నారు



అంతే కాకుండా లక్షల రూపాయల. పరికరాలు ఆసుపత్రిలో వచ్చి ఉన్న కూడా వాటిని అపరెట్ చేసే టెక్నీషియన్ లు లేక అవి తుప్పు పడిపోతున్నాయి ఏదైన అత్యవసర పరిస్థితులలో ఆక్సిడెంట్ అవుతే సంబంధిత రోగి గాయాన్ని గుర్తించాలంటే స్కానింగ్ అనేది అవసరం పడుతుంది ఆ స్కానింగ్ ను ప్రవేట్ ఆసుపత్రిలో వెళ్లి తీయాలంటే వేల రూపాయలు ఖర్చు పెట్టే స్తోమత లేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారు కావున జిల్లా ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్ ను ప్రారంభించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఎం జిల్లా నాయకులు రాజేందర్ అన్నారు.

### ఉద్యోగ జీవితంలో

### పదవి విరమణ అనేది సహజం

### - శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 30 జూన్ సూర్య మేజర్ న్యూస్**

42 సంవత్సరాల సుదీర్ఘ కెరియర్ అనంతరం పదవి విరమణ పొందుతున్న ఎస్.ఐ. రాజబాబు కు ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ప్రభాకర్ రావు ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. 1983 లో పోలీసు శాఖలో ఎ.ఆర్ పోలీసు కానిస్టేబుల్ నియామకమై, గడిచిన 42 సంవత్సరాలుగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో కూంబింగ్, వివిధ రకాల అపరేషన్స్ నిర్వహించడం జరిగింది. తనకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందారని అందుకోవడం జరిగింది. సర్వీస్ మొత్తంలో ఎ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ.. 1990 లో సివిల్ కానిస్టేబుల్ గా కన్వర్షన్ తీసుకొని,2010లో హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొంది,2014 ఏఎస్ఐ గా ప్రమోషన్ పొంది, అనంతరం 2018 లో సబ్-ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారని అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున మీకు, మీ కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందింస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం విజయ శంకర్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.



## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ముఖ్య సలహాదారుడిగా మహమ్మద్ ఇబ్రహీం

**మందమర్రి టౌన్, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్.**

ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ముఖ్య సలహాదారుడిగా మహమ్మద్ ఇబ్రహీం నియామకమయ్యారు. మందమర్రి మండల పరిధిలోని ఊరు మందమర్రి గ్రామానికి చెందిన మహ్మద్ ఇబ్రహీం ను ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ ముఖ్య సలహాదారుడిగా బాధ్యతలు అప్పగిస్తూ ఆదివారం సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దిన్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, సకినాల శంకర్, షారుక్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక చేయుత

**రామకృష్ణాపూర్, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్**

యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ పట్టణం అల్లూరి సీతారామరాజు నగర్ లో నివాసం ఉండే నిరుపేద కుటుంబానికి చెందిన నిరుపేద ముస్లిం అమ్మాయి వివాహానికి దాతలు ఇచ్చిన 8000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ చేతుల మీదుగా ఆదివారం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ , ,రమేష్ యాదవ్ యువ నాయకులు కనకరాజు సత్యపాల్ కలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల వర్గీకరణ చేపడితే ఆందోళన చేపడతాం

**నిర్మల్ ప్రతినిధి జూన్ 30, సూర్య మేజర్ న్యూస్**

ఎస్సీల వర్గీకరణ చేయడం మానుకోవాలని మాల సంఘం జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య డిమాండ్ చేశారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని మాల సంఘ భవనంలో సమావేశం నిర్వహించారు.ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎస్సీల వర్గీకరణ చేస్తామని చెప్పడాన్ని వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. ఇదివరకే రాష్ట్రంలో, దేశంలోనూ ఎస్సీలకు తీరని అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ చేపడితే తీవ్ర ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

### డీఎస్ పార్థివదేహానికి

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడి నివాళి

**నిర్మల్ జూన్ 30, సూర్య మేజర్ న్యూస్**

మాజీ మంత్రి, మాజీ పీసీసీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ పార్థివదేహానికి నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకులు అల్లూరి మల్లారెడ్డి నివాళులర్పించారు. ఆదివారం నిజామాబాద్లోని వారి నివాసంలో వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ ఉన్నారు.

## రేపటి నుంచి జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్

**నిర్మల్ జూన్ 30, సూర్య మేజర్ న్యూస్**




నిర్మల్ జిల్లాలో సోమవారం నుంచి జులై 31 వ తేదీ వరకు నెలరోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోలీసు, విద్య, కార్మిక శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రజారోగ్య శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. బాల కార్మికులు,వెట్టి చాకిరి, యాచన చేసే విద్యార్థులను గుర్తించేందుకు ఈ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించనున్నారు.

## సమస్యలు తీర్చాలని డీఈఓకు వినతి

**నిర్మల్ జూన్ 30, సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో డీఈవో రవీందర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఎస్జీటీ ఖాళీలను వెబ్ ఆప్షన్లో చూపెట్టాలని, అందరూ ఒకేసారి దరఖాస్తు చేయగా సర్వర్ బిజీ వచ్చిందన్నారు. సమస్యను తొలగించి ఖాళీగా ఉన్న పోస్టులను బ్లాక్ చేయకుండా చూడాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూమన్న యాదవ్, లక్ష్మణ్, సంఘ సభ్యులు ఉన్నారు.